

18వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు 9


# 31పై ఖాకీల ఫోకస్!

● విజయవాడ హైవేపై విచ్చలవిడిగా సప్లై అవుతున్న గంజాయి ● ఇయర్ ఎండ్ సెలబ్రేషన్స్ కోసం గుట్టుగా రవాణా ● గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు సమీపంలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో విక్రయాలు ● విక్రయం, స్మోకర్స్‌పై నజర్ పెట్టిన పోలీసులు ● ఎక్కడికక్కడ సోదాలకు యాక్షన్ ప్లాన్






హయత్ నగర్, మేజర్ న్యూస్: తెల్లవారితే డిసెంబర్ 31. న్యూ ఇయర్కు గ్రాండ్గా వెల్కం చెప్పేందుకు యూత్ ఉర్రూతలూగుతోంది. ఇందుకోసం లిక్కర్ పార్టీలతో సెలబ్రేట్ చేసుకునేందుకు ప్లాన్ చేస్తుండగా, మరికొందరు గంజాయి కిక్కుతో పార్టీ చేసేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఏటా డిమాండ్ కు పెరుగుతుండటంతో కొంతమంది స్మగ్లర్లు ఆంధ్రా హైదరాబాద్ కు గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని తరలిస్తున్నారు. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు కూడా చేరేలా నెట్వర్క్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి న్యూ ఇయర్ కు ఎఫెక్ట్ ఉండకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో, లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, తదితర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి గ్యాంగులపై నజర్ పెట్టారు. గాంజా హాట్ స్పాట్లు, అడ్డాలపై ఫోకస్ పెట్టి, స్మోకర్స్, విక్రయదారులపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమయ్యారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. విజయవాడ హైవేపై రవాణా.. హైదరాబాద్ సమీపంలో పట్టుబడుతున్న గంజాయి ప్రధానంగా విజయవాడ హైవేపైనే

మిగతా 2లో

### నాంపల్లి గ్రౌండ్‌లో నుమాయిష్‌కు

# అన్ని సౌకర్యాలతో సర్వం సిద్ధం

**బి. సురేందర్‌రెడ్డి -బి.ప్రభా శంకర్**

**ఈసారి 25లక్షల మంది సందర్శకులు సందర్శించే అంచనా**

● నుమాయిష్ సందర్శనకోసం ఆన్‌లైన్‌ద్వారా రిజర్వేషన్ టిక్కెట్ల కొనుగోలు సౌకర్యం ● ఈసారి నుమాయిష్‌లో యువ-మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌లకు పెద్దపీట ● దేశంలోని నలువైపుల రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్ళు ఏర్పాటు ● నుమాయిష్‌లో 100 సి.సి. టి.వి.లు-బైనాక్యూర్‌ల ద్వారా పోకిరీలపై నిఘా -పర్యవేక్షణ ● నుమాయిష్ ప్రవేశ టిక్కెట్టు ఒక్కరికి ధర రూ.50లు ● సీనియర్ సిటిజెన్లకోసం ఉచితంగా అందుబాటులో రెండు ట్రై సైకిళ్లు ● సొసైటీ ఇంటర్నల్ సెక్యూరిటీ-నగర పోలీసు విభాగం ద్వారా గట్టి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ● మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప దినాల నేపథ్యంలో నుమాయిష్ రెండు రోజుల పాటు వాయిదా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంప ల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి,1వ తేదినుంచి ప్రారంభం అయ్యే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శ నకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యా వని,సందర్శకులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు, భద్రత చర్యలుకూడ చేపట్టడం జరిగిందని

మిగతా 2లో

### మల్కాజిగిరిలో

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

● బీఆర్ఎస్‌కు కార్పొరేటర్ కొత్తపల్లి మీనా గుడ్ బై ● తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరిన నేరెడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి దంపతులు ● వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగర వేస్తాం : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ తరువున గెలిచిన కార్పొ రేటర్లు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. గత ఏడాది బీఆర్ఎస్ కు చెందిన ఇద్దరు కార్పోరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి..,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏడాది వ్యవధిలోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరో (నేరేడ్ మెట్) కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఆ పార్టీకి జలక్ ఇచ్చారు. దీంతో మల్కాజిగిరి నియోజకవర్గంలోని 9 డివిజన్ లలో బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 4 కు పెరిగింది. బీఆర్ఎస్ సంఖ్యా బలం 3 కు పడిపోయింది. కాంగ్రెస్ కు ఇద్దరి కార్పొరేటర్ల బలం ఉంది. నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి, ఆదివారం నేరేడ్ మెట్ లో జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ, మల్కాజిగిరి ఇంచార్జి రాంచంద్రరావు సమక్షం లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా

మిగతా 2లో

# ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -1 నందు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్క రించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నీకోసం జీవిస్తే

మిగతా 2లో



# మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**మొదటి పేజీ తరువాయి :**వారు, కార్పొరేటర్ దంపతులు, అనుచరులకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి, బిజెపి పార్టీ సిద్దాంతాలకు ఆకర్షితులమై తనతో పాటు తన అనుచరులు అందరూ బీజేపీ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు సాయి కిరణ్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, ఆకారం సాయి, శ్యామ్, రమేష్, రాజు, ఆల్బర్ట్,రాజ్, మోహిత్, అజయ్, జాన్, జోషియా, రమేష్, సురేష్, ప్రమోద్, గ్రీజ, ఉమారాణి, ఆకాంక్ష, కళ, లక్ష్మి తదితరులు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. **★తెలంగాణలో భవిష్యత్ భారతీయ జనతా పార్టీదే ...**
జీహెచ్ఎంసీ పై కషాయ జెండా ఎగరటం ఖాయం : ఎంపీ ఈటెల రాజేందర్
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...నేను బీజేపీలో ఉన్నందుకు గర్వపడుతున్నాను. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడా నికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని ప్రజలందరికీ అర్థం అయ్యిందన్నారు. పార్ల మెంట్ ఎన్నికలలో తెలంగాణలో హైదారాబా ద్ చుట్టు గెలిచిన పార్టీ మనదన్నారు. జీహె చ్ఎంసీ ఎన్నికల్లో వికసించేది కూడా బీజేపీనే అన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నిక ల్లో అధికార పార్టీకి 40 శాతం ఓట్లు వస్తే, బిజెపికి 35% ఓట్లు వచ్చాయన్నారు. ఇక భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఏ పార్టీలో అయినా జాతీయ అధ్యక్షుడు దగ్గర నుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు ఈ పార్టీ నాది అనే భావన లేకపోతే ఆ పార్టీ బ్రతకదు. బిజెపి పార్టీలో ప్రతి ఒక్కరూ ఓనర్ లెక్కనే ఉంటారుని, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ అని తెలిపారు. అతి పెద్ద ప్రజా స్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న పార్టీ బీజేపీ అన్నారు. ఇటీవల తాను ఓ కార్యక్రమానికి వెళ్ళినప్పుడు., దేశానికి దిక్సూచి మోదీ తప్ప ఎవరు కనిపించడం లేదు అని సీనియర్ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తనతో అన్నారని ఎంపీ తెలిపా రు. ఆ మాటలు విని నేను గర్వపడ్డానన్నారు. మహా భారతంలో సంజయుడికి మాత్రమే ఎక్కడ ఏం జరుగుతుందో చూసే శక్తి ఉండేది.. ఆయనే ధృఎతరాష్ట్రునికి యుద్ధంలో ఏం జరు గు తుందో కళ్ళకు కట్టినట్లు చెప్పేవాడన్నారు. కానీ,నేడు సెల్ ఫోన్ ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతుందో ప్రతి సామాన్యుడు తెలుసుకుం టున్నాడని, ప్రతి ఒక్కరూ సంజయుడే అన్నారు. సిరియా, ఇరాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లా దేశ్ లో జరుగుతున్న నర మేదాన్ని అందరూ గమనిస్తున్నారని తెలిపారు. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని అందరికీ అర్థం అయ్యిందన్నారు. భారత జాతి అంతా అదే భావనకు వచ్చింద న్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అధికారం ఇచ్చాం. కానీ ఇంకా శక్తి వంతం చేయాల్సి ఉండే అనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ఎక్కడో తప్పు జరిగింది.. ఆ శక్తి ఇచ్చి ఉంటే భారత్ ఇంకా సుభిక్షంగా ఉండేదని వారు భావిస్తున్నారు. అందుకే ఏ ఎన్నిక జరిగినా బీజేపీకే పట్టం కడుతున్నారని చెప్పారు.నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండి మరింత కాలం ఈ దేశానికి నాయక త్వం వహించాలని దేశ ప్రజలు కోరుకుంటు న్నారని తెలిపారు. ప్రపంచంలో ఏ మూలన ఉన్న నేను భారతీయుణ్ణి అని గర్వంగా చెప్పు కునే స్థితికి తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిది.కరోనా కష్టకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంటే, మన దేశం మాత్రం స్థిరంగా ఉండటమే కాదు ఇప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మారిందంటే కారణం బీజేపీ, నరేంద్ర మోదీ నాయకత్వమన్నారు. భారతదేశం 11 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎదిగింది. 3వ స్థానంలో నిలబెట్టాలి అనేది మోడీ సంకల్ప మన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి అయినా అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది భారత్.అందుకే ప్రజలందరి గుండెల్లో మోడీ స్థానం సంపాదిం చుకున్నారు. వికసిత భారత్ కోసం కలలు కంటున్నారు. భారతదేశం విశ్వగురువుగా ఎదగటానికి మోడీ గారు వేసిన వునాది పని చేస్తుందన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నిక లలో తెలంగాణ రాష్ట్రంలో హైదారాబాద్ చుట్టు గెలిచిన పార్టీ మనది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వికసించేది కూడా బీజేపీనే నని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి 40 శాతం ఓట్లు వస్తే, బిజెపికి 35% ఓట్లు వచ్చాయని, నువ్వా నేనా ...? అనే రీతిలో గట్టిపోటీనిచ్చామ న్నారు. పార్టీలో చేరిన వారందరని కడువులో పెట్టు కుని కాపాడుకుంటామన్నారు. రేవు జీహె చ్ఎంసీ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇక తెలంగాణలో భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీదే అని ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.భాను ప్రకాశ్, సీనియర్ నాయకులు ఆర్ కె శ్రీనివాస్, ప్రియతం రామకృ్షష్ణ, జీడి బాలచందర్ గౌడ్, ప్రసన్నకుమారి, డివిజన్ ల అధ్యక్షులు, కార్యదర్శులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంపల్లి గ్రౌండ్‌లో నుమాయిష్‌కు అన్ని సౌకర్యాలతో సర్వం సిద్ధం




చెప్పారు. నుమాయిష్‌లో డబుల్ డెక్కర్,మినీ ట్రైన్‌కూడ సందర్శకులకు ఎంతో వినోదాన్ని ఇస్తుందని, అంతేగాక, సాంస్క తిక ప్రదర్శనలుకూడ ప్రతి రోజు ఉంటాయన్నారు. నుమా యిష్‌కు వచ్చే సీనియర్ సిటిజ న్లకోసం ప్రత్యేకంగా రెండు ట్రై సైకిళ్లు అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. నుమాయిష్‌లో ఒక్కరికి ప్రవేశ రుసుం రూ.50ల అని,ఇక్కడి నుమాయిష్‌వల్ల పరోక్షంగా 10వేల మందికి ఉపాధిని కల్పిస్తుందన్నారు. నుమాయిష్‌లో ప్రత్యేకంగా ఉచిత

**మొదటి పేజీ తరువాయి :**ఎగ్జిబిషన్ సొసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి,కోశాధికారి డా. బి. ప్రభా శంకర్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నుమాయిష్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వారు విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా బి. సురేందర్‌రెడ్డి, డా.బి. ప్రభా శంకర్‌లు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటీ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌కింద కంపెనీస్ యాక్టు–1956కింద రిజిస్టర్ చేయబడిందని, వాస్తవానికి ఎగ్జిబిషన్ 1938లో నగరంలోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో మొదట ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కింద ప్రమోట్ చేసి, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ ఎగ్జిబిషన్ సొసైటీ 1946నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్‌నుంచి నుమాయిష్‌ను ప్రారంభించడం జరిగిందని,ఇప్పటికే 1965లో సిల్వర్ జూబ్లీ వేడుకలు,1998లో గోల్డన్ జూబ్లీ వేడుకలు,2000 సంవత్సరంలో డైమండ్ జూబ్లీ,2015లో ప్లాటీనం జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నామన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 విద్యా సంస్థలను కొనసాగుతున్నాయని,ఈ విద్యా సంస్థల్లో సుమారు 30వేల మంది విద్యార్థులకు నామినల్ ఫీజుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. 2025 సంవత్సరం నుమాయిష్‌లో 2000వేలవరకు స్టాళ్ళకు తగిన అనుమతి ఇచ్చామని,అందుకు స్టాళ్ళ నిర్వాహకులుకూడ శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఆకస్మిక మరణంవల్ల,జనవరి,1వ తేదిన అధికారికంగా ప్రారంభం కావల్సిన నుమాయిష్ ప్రారంభోత్సవ వేడుకలను తాత్కలికంగా వాయిదా వేయడం జరిగిందని, ఈ ప్రారంభోత్సవ వేడుకలు జనవరి,3వ తేదిన ప్రారంభం కావచ్చన్నారు. ఈసారి నుమాయిష్‌లో యువ,మహిళా ఏంటర్‌ప్రె న్యూర్‌లకు పెద్దపీటం వేశామని,కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు,సౌత్ ఇండియానుంచి నార్త్ ఇండియావరకు, వెస్ట్ బెంగాల్‌నుంచి ముంబాయి, గుజరాత్ రాష్ట్రాల వారికికూడ నుమాయిష్‌లో స్టాళ్ళ ఏర్పాటుకు తగిన అనుమతి ఇచ్చామని వారు ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేసి,స్టాళ్ళ నిర్వాహ కులకు ,సందర్శకుల కుకూడ ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు యశోద ఆసుపత్రి డాక్టర్లు,తమ సొసైటీ తరపున డాక్టర్లుకూడ అందుబాటులో ఉండి సేవలు అందజేస్తారన్నారు. నుమాయిష్‌లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండ గట్టీ చర్యలు,అన్ని వైపుల ప్రమాద నివారణకు సంబంధించిన వాటిని అమర్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ నుమాయిష్‌లో వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లుకూడ ఉన్నాయని,వివిధ శాఖల సమన్వయంతో 45 రోజులపాటు నిర్వహించే నుమాయిష్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ఎగ్జిబిషన్ సొసైటీ అన్ని విధాలుగా తమవంతు కృషి చేస్తుందని, ఈ నుమాయిష్‌కు సందర్శకులు,స్టాళ్ళ నిర్వాహకులు,వివిధ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది,వాలంటీర్లుకూడ తమవంతు పూర్తి సహకారం అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కె. నిరంజన్,జాయింట్ సెక్రెటరి డి. మోహన్,పబ్లిసిటీ సబ్ కమిటీ సలహాదారులు డా. ఎం. సురేష్‌రాజ్‌లు పాల్గొని ప్రసంగించారు. .

## ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగాం

**మొదటి పేజీ తరువాయి :**నీలోనే నిలిచిపోతావు, అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలే తనకు స్ఫూర్తి అని అన్నారు. నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందని అన్నారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. ఇప్పటికే దాదావు 16 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన అంబేద్కర్ విగ్రహ దాత మేకల నాగేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివారెడ్డి, బిక్షపతి, ముత్యాలు, జలగం చంద్రయ్య, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కుంటపల్లి రమేష్, అధ్యక్షులు దాసరి మల్లేష్, ఉపాధ్యక్షులు మూరకొండ మధు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదగిరి, దేవరాయ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 31పై ఖాకీల ఫోకస్!




**మొదటి పేజీ తరువాయి :**ఎక్కువ కేసులు నమోదయ్యాయి. రాజధాని సమీపం, ఆంధ్రాకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అటువైవు నుంచి తరలిస్తున్న గంజాయి ఎక్కువగా ఈ రహదారి గుండా వెళ్తుందని పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో బయటపడిట ఘటనలు అనేకం. లారీలు, ట్రాలీ సుమోలు, ఇతర వాహనాల్లో తరలిస్తుండగా పట్టుబడిన సంధర్భాలు ఉన్నాయి. కాగా, హైవే మీదుగా అధికారుల కన్నుకప్పి సరఫరా చేసిన గంజాయిని ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా యూత్ ను టార్గెట్ చేసి, ప్రత్యేక కోడ్ లతో అంటగడుతున్నారు. అందులో కొంతమందికి డబ్బు, గంజాయి తక్కువ ధరకు విక్రయిస్తామని ఆశ చూపించి విక్రయదారులుగా కూడా మారుస్తున్నారు. దీంతో ఆ మహమ్మారి ఇప్పుడు నగరంలోని గల్లీలకు కూడా పాకింది. ప్రధానంగా నగరంలోని కొన్ని ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్, హాస్టల్స్, రెస్టారెంట్లు, హోటళ్లు కూడా గంజాయికి అడ్డాగా మారాయనే ఆరోపణలున్నాయి.

సిటీ శివారు ప్రాంతాలు దాటితే.. విజయవాడ హైవే నుంచి తరలిస్తున్న గంజాయి రవాణా సిటీ శివారు ప్రాంతం దాటి లోపలికి వెళ్తే ఎవరూ పట్టించుకోరనే కోణంలో కూడా స్మగ్లర్లు వేర్వేరుగా గంజాయిని తరలిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా శివారు డివిజన్లు అయిన హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ ప్రాంతాల గుండా తరలుతుందనే ఆరోపణలూ లేకపోలేదు. దీంతో పోలీసు శాఖ వారు తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా గౌరెల్లి గ్రామం నుంచి నాగోల్ డివిజన్ లోకి ప్రవేశించే రోడ్డు, గౌరెల్లి నుంచి మన్సూరాబాద్ డివిజన్లోకి ప్రవేశించే రహదారి, విజయవాడ హైవే నుంచి హయత్ నగర్ ప్రాంతం గుండా వెళ్లే రోడ్లపై పోలీసులు నజర్ పెట్టారు. ఈ మేరకు తనిఖీలు ముమ్మరం చేశారు.

**గంజాయి కొనుగోళ్లు, అమ్మకందారులపై ఫోకస్ ...** డిసెంబర్ 31 వచ్చిందంటే పార్టీల్లో గంజాయి మత్తు కామనైపోతోంది. ఇదే విషయం పోలీస్ ఆఫీసర్ల దృ ష్టిలో కూడా ఉంది. దీంతోనే ఈసారి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో గంజాయి మత్తుకు తావులేకుండా పోలీస్ ఆఫీసర్లు పక్కా ప్లాన్ వేస్తున్నారు. ఇప్పటికే యాంటీ నార్కొటిక్ బ్యూరోతోపాటు లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు కేసులు నమోదు చేసి, పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేశారు. ఓ వైవు ఆఫీసర్లు తనిఖీలు చేపట్టి గంజాయిని పట్టుకుంటున్నా, ఇతర ప్రాంతాల నుంచి సరఫరా మాత్రం ఆగడం లేదు. దీంతో న్యూ ఇయర్ నేపథ్యంలో స్పెషల్ రైడ్స్ చేపట్టేందుకు ఆఫీసర్లు రెడీ అయ్యారు. లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, యాంటీ నార్కొటిక్ బ్యూరో సిబ్బందితో పాటు ఇతర వింగ్ ల అధికారుల సమన్వయంతో గంజాయికి చెక్ పెట్టేలా కసరత్తు చేస్తున్నారు.

**తనిఖీలు ముమ్మరం...** సిటీ శివారులోని విజయవాడ హైవే, రింగురోడ్డు ప్రాంతాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. న్యూ ఇయర్ నేపథ్యంలో ప్రత్యేక బృఎందాలతో తనిఖీలు ముమ్మరం చేశాం. ఎక్కడికక్కడ సోదాలు నిర్వహించి గంజాయి విక్రయాలు, స్మోకర్స్ ఆటకట్టిస్తాం. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎలాంటి గొడవలు లేకుండా వేడుకలు నిర్వహించుకోవాలి.
– కాశిరెడ్డి, ఏసీపీ వనస్థలిపురం

# అవసరం లేని వైద్యంతో ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వ్యాధుల పట్ల సరైన అవగాహన లేని చాలామంది యూట్యూబ్ లో వీడియోలు చూసి తమకు లేని వ్యాధిని ఉందని నిర్ధారించుకొని అక్కరలేని వైద్యాలు చేయించుకొని ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సి గుప్తా అన్నారు. ఆదివారం జపాన్ ఇకిగాయ్ సిద్ధాంతాలతో ఏర్పాటుచేసిన డయాబెటిక్ ఫుట్, వాస్కులర్

**- డాక్టర్ పీసీ గుప్తా, వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్**

క్లినిక్ ను ఆయన అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్ ఆఫ్ ఇండియా జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నితిన్ మోకల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిసి గుప్తా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న అనేక వీడియోలు చూస్తూ చాలామంది మోసపోతున్నారని వాస్తవాలు ధ్రువీకరించుకాకుండా అక్కరలేని వైద్యాలకు వెళ్తున్నారని ఇది మంచి పరిణామం కాదని అన్నారు. డాక్టర్ నితిన్ మోకల్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం డయాబెటిక్ హబ్ గా మారుతుండడం ఆందోళనకరంగా ఉందని, రోజురోజుకు అన్ని వయసుల్లో డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఇది ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు శారీరక వ్యాయామాలు చేయడం వల్ల డయాబెటిక్ నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ఇకిగాయ్ వైద్యులు విశ్వనాథ్ ఆత్రేయపురపు, మణి కాంత్ కారుమూరి మాట్లాడుతూ జపాన్ లో ఎక్కువగా విశ్వసించే ఇకిగాయ్ సిద్ధాంతాలతో తమ వైద్య చికిత్సలు ఉంటాయని అన్నారు.

## డాక్టర్ మోతుకూరు రాంచందర్‌కు, ఏపిజె అబ్దుల్ కాలం హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : ప్రముఖ సైకాలజిస్ట్, డా.మోతుకూరు రాం చందర్‌కి ప్రతిష్టాత్మకమైన డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు-2024 ఆదివారం, హైటెక్స్ హైదరాబాద్ లో జరిగిన డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం అవా ర్డ్ ల కార్యక్రమంలో, యాక్ట్ నవ్ ' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమం లోసేవా రంగంగంలో ఉన్న ప్రముఖ డాక్టర్స్ లను గుర్తించిన సంస్థ అధికారులు డా. మోతు కూరుకు, డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం బెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ ని అందచేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో సమాజం లో మానసిక ఆరోగ్యం పెంపుదలకు గత కొన్ని సంవత్సరాలు గా, విశేష కృషి చేస్తున్న డా.మోతుకూరి రాంచందర్ కు డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం హుమానిటేరియన్ ఎక్సెలెన్స్ అవార్డ్ -2024" తో సన్మానించనైనది. ఈ సందర్భంగా డా.మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మనస్తత్వ శాస్త్రం, మానవతా సేవా రంగంలో చేస్తున్న విశేష కృషికి, తన అంకితభావానికి, నిబద్ధతకు నిదర్శన మన్నారు. సమాజం లోని మనసిక రుగ్మతల నిర్మూలనకు అనేక ఆవగాహనా కార్యక్ర మాలను నిర్వహించడం, ఉచిత కౌ న్సి లింగ్ అందచేయడం జరిగిన దన్నారు. నాలో మరింత బాధ్యతను పెంచిందని, నిరంతరం సైకాలజి రంగ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. కొత్తగ ఎదుగుతున్న సైకాలజిస్ట్ లకు




సరైన మార్గ దర్శనం చేస్తానని అన్నారు. నా పనికి వారి గుర్తింపు నా వృత్తిలో శ్రేష్ఠత కోసం నిరంతరం కృషి చేయడానికి ఈ అవార్డ్ అద్భుతమైన ప్రేరణ అని అన్నారు.ఈ అవార్డ్ అందచేసిన ' యాక్ట్ నవ్' సంస్థ అధ్యక్షులు డా.కె.యస్.మూర్తి కి, డా.హరిణికి కృతజ్ఞతలు తెలిపారు.

# బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న సంగెం రమేష్ కుమార్

▶▶ ఉత్తమ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు ( 2024 ) గా అవార్డ్

▶▶ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, ఉపాధ్యాయులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃవిద్యా రంగంలో 25 సంవత్సరాలకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో అనుభవం కల్గిన సంగెం రమేష కుమార్ దశాబ్దానికి పైగా విదేశాలలో పని చేసి, గ్లోబల్ విద్యా వ్యవస్థలపై విస్త్రతమైన దృష్టిని సాధించి విద్యార్థులకు ఉత్తమమైన సేవలు అందించడంతో పాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు, ఇతర ఉన్నత విద్యాభ్యాసానికి అర్హత సాధించే విధంగా ఉచిత తరగతులు నిర్వహించి సమాజానికి తన వంతు సేవలు అందించినందుకు ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ మ్యాథ్స్ టీచర్ 2024కు గాను ఎంపికయ్యారు. ఈ మేరకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 కార్యక్రమం సందర్భంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ ట్రైనింగ్ వారు రమేష్‌కుమార్ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందజేశారు. రమేష్‌కుమార్ తన తండ్రి ఎస్. యాదగిరి శర్మ ద్వారా విలువలతోకూడిన నడవడికను పొంది నల్లగొండ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాకుడిగా పని చేసి తండ్రి ప్రేరణగా గ్రీమీణ పాఠశాలలో చదువు ప్రారంభించి తక్కువ వనరులతో కూడిన సవాళ్లను ధైర్యంగా ఎదర్కొని విద్యాభ్యాసంలో పట్టబద్రతను సాధించారు. విద్యా రంగంలో 25 సంవత్సరాల అనుభవం కల్గిన ఆయన దేశాబ్దానికి పైగా విదేశాలలో పని చేసి గ్లోబల్ విద్యా వ్యవస్థలపూ విస్త్రతమైన దృష్టి సారించారు. అంతర్జాతీయ అనుభవం ఆయన బోధనా పద్ధతులకు కొత్త వైవిద్యం జోడించి ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులను ప్రేరేపించే విధానాలను అందించారు. ప్రస్తుతానికి కుమార్ విదేశాల్లో జెఈఈ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తు విద్యార్థులను విద్యా శిఖరాలకు దారి తీయిస్తున్నారు. 2007 నుంచి 2013 వరకు హైదరాబాద్ వనస్థలిపురంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌గా పని చేసిన సమంయలో ఆయన ట్రైన్ ద ట్రైనర్ కార్యక్రమంలో భాగంగా అనేక స్ఫూర్తి దాయక శిక్షణ శిబిరాలను నిర్వహించారు. ఆ కాలంలో పేద విద్యార్థుల కోసం ఉచిత తరగుతులను నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడం విద్య అందరికి అందుబాటులో ఉండాలని నిరూపించారు. డాక్టర్ చుక్క రామయ్య మార్గ దర్శకత్వం కింత కుమార్ క్వికర్ మ్యాథ్స్ అనే పుస్తకాన్ని రచించి అనేక మంది విధ్యార్థులకు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే శక్తిని అందించారు. వారి విద్యా పరమైన సమర్పణ, ఆవిష్కరణ పద్ధతులు, విద్యా రంగానికి చేసిన నిరంతర కృషి కారణంగా ఆయన బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్నారు. ఈ పురస్కారం విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఆయన చూపించిన మార్గదర్శక ప్రభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. నిరంతరం విద్యార్థుల ఉన్నతి కోసం ఉపాధ్యాయుడుగా సేవలు అందించడంతో పాటు బోధనా పద్ధతులకు కొత్త వైవిద్యం జోడించి ఇవ్వడం విద్యార్థులు ఉన్నతులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలన్న సంకల్పంతో మెళుకువలతో కూడిన, పోటీ పరీక్షలలో తమ సత్తా చాటే విధంగా మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా పుస్తకాలు రచించి అందించడం ద్వారా తన సేవలను గుర్తించి ఉత్తమ టీచర్‌గా అవార్డ్ అందజేయడం సంతోషదాయకమని రాబోయే రోజుల్లో మరింత స్ఫూర్తితో విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సంగెం రమేష్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

### తెలంగాణ పోలీస్‌ద్వారా ట్రాఫిక్ నకిలీ ఆన్‌లైన్ ఈ -చాలన్ డిస్కౌంట్‌ను నమ్మవద్దు- నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ పి.విశ్వ ప్రసాద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅన్ని రకాల వాహనాలమీద పెండింగ్ చాలన్లు ఉన్న వాహనాలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక డిస్కౌంట్‌ను ప్రకటించిందంటూ నకిలీ ఆన్‌లైన్‌లో తగిన ప్రకటన వెబ్‌సైట్లలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి.విశ్వ ప్రసాద్ తీవ్రంగా స్పందించి, ఈ వార్తను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ తరపున జారీ చేసిన ఓ ప్రకటనలో నకిలీ ఆన్‌లైన్ ట్రాఫిక్ ఈ చాలన్ డిస్కౌంట్‌పై స్పందించి, అదంతా బోగస్‌అని,ఇలాంటి వాటిని ఏమాత్రం వాహనదారులు నమ్మవద్దని ఆయన తేల్చిచెప్పారు. నగరానికి చెందిన అన్ని రకాల వాహనారులు తమ వాహనాలమీదనున్న పెండింగ్ ఈ -చాలన్లమీద ఏమాత్ర డిస్కౌంట్‌ను తెలంగాణ పోలీస్ శాఖ ప్రకటించలేదని, ఈవిషయాన్ని వాహనాదారులు నకిలీ ఆన్‌లైన్ ప్రకటను ఏమాత్రం నమ్మవద్దని,ఒకవేళ ఆలాంటి ప్రకటనను జారీ చేసే ఉద్దేశ్యమే ఉంటే, నేరుగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నోటిఫికేషన్ అధికారికంగా జారీ చేస్తోందని నగర అదనపు కమీషనర్ పి.విశ్వప్రసాద్ తెలిపారు.

## కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా,మేజర్ న్యూస్..కాలనీ అభివృఎద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్,ఇందిరమ్మ కాలనీల అసోసియేషన్ అధ్యర్యంలో రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాలనీ ప్రతినిధులు కొండగళ్ల అశోక్,బివి నర్సింహరెడ్డి,రామబ్రహ్మం,బర్ల రాంచందర్రెడ్డి,కాసుల సురేష్,బాణాల రామకృాఎష్ణారెడ్డి పాల్గోన్నారు.

## హనుమాన్ పూజలో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరన్న గుట్ట రామాలయంలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ అభిషేక, గణపతి పూజ, హోమం కార్యక్రమం హనుమాన్ దీక్ష స్వాములు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంత పవిత్రంగా హనుమాన్ దీక్ష పాటిస్తూ వీరన్న గుట్ట ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని హోమం కార్యక్రమం నిర్వహించిన వారందరికీ హృాఎదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములు, కాలనీ సంక్షేమ సభ్యులు, మహిళలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాధ దేవాలయానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రూ 2 లక్షల విరాళం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని వినాయక్ నగర్ లో గల శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాధ దేవాలయా న్ని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ముఖద్వారం ఏర్పాటుకు తన వంతుగా రూ 2 లక్షల రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, దేవాలయానికి విరాళం అందచేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్, బీఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య,గంగాధరి రాజు, తుపాకుల జనార్దన్ పాల్గొన్నారు

## 2న ఎర్రోళ్ళ సురేష్ సంతాప సభ : గాయని సాయిపావని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః

ప్రముఖ గాయని సాయిపావని భర్త ఎర్రోళ్ళ సురేష్ సంతాప సభ 'జనవరి2' న ముషీరాబాద్ నియోజకవర్గపరిధిలోని గాంధీనగర్‌లోని జనతా ఫ్రెండ్స్ అసోసియేషన్ బీఆర్‌టీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్లు గాయని సాయిపావని ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.లోకా యుక్తలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఇటీవల అనారోగ్య కారణంగా చికిత్సపొందుతూ ఎర్రోళ్ళ సురేష్ మృతి చెందాడు. సాంస్కృతిక విలేకరులు ఎర్రోళ్ళ సురేష్ మృతికి ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

# ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై ఎంక్వయిరీ చేయాలి

- ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్ల రూపాయలు గోల్ మాల్ చేసిన కేటీఆర్
- బిఆర్ఎస్ పాలనలో క్విడ్ ప్రోకోతో ఎన్ క్యాష్ మెంట్
- ఏసీబీ, ఈ డి లతో విచారణ జరిపించాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఫార్ములా ఈ రేస్ మాత్రమే కాదు...ఓఆర్ఆర్ టోల్ లీజుపై కూడా ఎంక్వయిరీ చేయాలని పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర గౌడ్ కోరారు. ఐ ఆర్ బి ఇన్ ఫ్రా సంస్థకు 30 ఏళ్లు కట్టబెట్టింది కూడా పెద్ద స్కామే అని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్ల రూపాయల గోల్ మాల్ చేసిన బిఆర్ఎస్ నేత కేటీఆర్ పై ఎసిబి మరియు ఈడి కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 27, 2023న, తెలంగాణ ప్రభుత్వం 30 సంవత్సరాల పాటు ఔటర్ రింగ్ రోడ్ (ఓ ఆర్ ఆర్) ని నిర్వహించడం కోసం ఐ ఆర్ బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్కు లీజుకు ఇచ్చిందన్నారు. కొంతకాలం తర్వాత, జూలై 4, 2023న, ఐ ఆర్ బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ 25 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి బిఆర్ఎస్ పార్టీకి ఇస్తే..వీటిని జూలై 13, 2023న భారత రాష్ట్ర సమితి పార్టీ ఎన్ క్యాష్ చేసిందనారు. ప్రభుత్వ కాంట్రాక్టు మరియు ఎలక్టోరల్ బాండ్ క్యాష్మెంట్ యొక్క సామీప్యత క్విడ్ ప్రోకో లావాదేవీలపై బలమైన అనుమానాలను లేవనెత్తుతున్నాయని, గణనీయమైన ఆర్థిక సహకారాల కోసం రాజకీయ అనుకూలతలు మార్పిడి చేయబడ్డాయని ఆరోపించారు. జూన్ 16, 2023న, తెలంగాణ ప్రభుత్వం వరంగల్లోని కైటెక్స్ గార్మెంట్స్ మొదటి యూనిట్ కార్యాచరణ స్థితిని ప్రకటించిందని, ఆతరువాత కైటెక్స్ గార్మెంట్స్ జూలై 5, 2023న 15 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిందని, వీటిని బిఆర్ఎస్ పార్టీ జూలై 17, 2023న ఎన్ క్యాష్ చేసిందన్నారు. అదేవిధంగా, సెప్టెంబర్ 28, 2023న రంగారెడ్డి జిల్లాలో రెండవ యూనిట్ని స్థాపించిన తర్వాత, కైటెక్స్ అక్టోబర్ 12, 2023న 10 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసిందని, అక్టోబర్ 16, 2023న బిఆర్ఎస్ పార్టీ ద్వారా క్యాష్ చేయబడిందన్నారు.గణనీయమైన బాండ్ కొనుగోళ్లను అనుసరించే అనుకూలమైన ప్రభుత్వ చర్యల యొక్క దగ్గరి క్రమం క్విడ్ ప్రోకో ఏర్పాట్ల నమూనాను సూచిస్తుందని, ఇక్కడ ఆర్థిక సహకారాన్ని పొందేందుకు రాజకీయ ప్రభావం దుర్వినియోగం చేయబడిందని అన్నారు. ఆర్థిక లాభాలకు బదులుగా నిర్దిష్ట కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని, మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 (పి ఎం ఎల్ ఏ) ప్రకారం నేరంగా పరిగణించబడే రాజకీయ విరాళాల ముసుగులో నిధుల స్వభావం మరియు మూలాన్ని దాచే ప్రయత్నం చేశారన్నారు.ఈ విషయంపై శనివారం సిఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ,ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఫిర్యాధు చేశామన్నారు.ఫార్ములా ఈ రేస్ పై ఫిర్యాధు చేసిన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ గారు ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై కూడా ఎసిబి,ఈడి లకు ఫిర్యాధు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షులు గాలిగల్ల సాయిబాబా, బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,దేవర శివ, గౌతమ్ శంకర్ గౌడ్, వూల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి విద్యార్థుల పవర్ ఏంటో చూపిస్తాం : ఏఐపీఎస్‌యు నేతల వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటి (ఏఐపిఎస్ యు ) ఆధ్వర్యంలో బషీర్ భాగ్ లోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మిట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బోడ అనిల్,మన్నే కుమార్ లు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,నూతన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం గురించి పట్టించు కోకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ 8200కోట్ల రూపాయలు వెంటనే రిలీజ్ చేయాలని,అదేవిధంగా శిథిలావస్థలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ భవనాలు మరియు స్థానికంగా అనేక సమస్యలతో సంక్షేమ హాస్టల్లో సతమతమవుతున్నాయని అన్నారు. కామన్ విద్యా విధానాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఈ మధ్యకాలంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.విద్యార్థులపై ఒత్తిడికి గురి చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 25, 26 లలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఈ రాష్ట్ర మహాసభలకు ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, కేరళ ఎంపి ఎంకే ప్రేమ్ చంద్రన్, జాతీయ కార్యదర్శి షఫీ ఉల్లా మరియు రాష్ట్ర నాయకత్వం,వివిధ జిల్లాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని అన్నారు. ఫిబ్రవరి రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభలను విద్యార్థులు మేధావులు అందరు కలిసి విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు సాయికుమార్, రాజు, రవి గోపాల్ సింగ్ ఠాకూర్, ఆనంద్ కుమార్, శివాజీ తదితరులు పాల్గొన్నారు

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలండర్.....

# ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్,బండి రమేష్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని శేరిలింగంపల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంలు ఆవిష్కరించారు. శేరిలింగ ంపల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు అన్నారు. ఆదివారం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు.ముందుగా ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ బండి రమేష్, జగదీశ్వర్ గౌడ్ లను శాలువాతో సత్కరించి సన్మానించారు.చలివేంద్రం ,మెడికల్ క్యాంప్స్,ఉచిత వుస్తకాల పంపిణీ,గిఫ్ట్ ఆర్టికల్స్ ఫర్ డిసేబుల్డ్ చిల్డ్రన్,వృద్ధులకి ఆహారం పంపిణీ,బెడ్ షీట్స్ డిస్ట్రిబ్యూషన్ , అనాథ పిల్లలకు ఉచిత భోజనం మరియు వుస్తకాలు పంపిణీ, ఉచిత మందుల పంపిణీ,పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని గుర్తుచేశారు.. ఇలాగే ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు సైతం చాలా చురుకుగా పాల్గొంటున్నారని యలమంచి ఉదయ్ కిరణ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు యలమంచి టీం సభ్యులు,నియోజకవర్గ నాయకులు , నాయకులు,మియాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్, సీఎల్పీ పద్మిని, సత్యారెడ్డి, విజయ్, వినోద్, కామినేని శ్రీనివాస్, నాని, శివ ,సింహాచలం,గురువులు,సుబ్బరాయుడు, చిరంజీవి, బాల మురళి, శేషు,శ్రీరాములు, వీజేఆర్ సుబ్బారెడ్డి, డి రమణ, నాగరాజు, నాయుడు, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, పవన్, వంశీ, ప్రవీణ్, చారి, సాయి, నవీన్,శేఖర్, వినోద్, శ్రీకాంత్ చౌదరి, కృష్ణ రెడ్డి, చిరంజీవి, వరుణ్,శ్రేయాస్ ,వెంకట్రావు,కేఎల్ నాయుడు,మధు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం
### జగదీశ్వర్ గౌడ్




హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ మదీనాగూడ కు చెందిన కీర్తన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి చేసుకోవడంతో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.1.20 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఆదివారం వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు షేక్ బాజీ,ముస్తఫా, భిక్షపతి,రత్నాక్ రెడ్డి,కృష్ణ,విష్ణు తదితరలు పాల్గొన్నారు.

# పుస్తక విపంచి



హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో 37 వ వుస్తకాల పండుగ కు విపంచి ఫౌండేషన్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బుక్ ఫేర్ అధ్యక్షులు కవి యాకూబ్ గారికి వుస్తకాల వితరణ కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా వివిధ స్టాల్ సందర్శించి గ్రామీణ గ్రంథాలయాల కోసం కోసం వుస్తకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, కాలోజి గ్రంథాలయ నిర్వాహకులు ఆందోజు నాగ భూషణం, జ్యోతిష నిపుణులు కూరెళ్ల నర్సింహా చారి, చిన్నారులు అక్షిత, సాయి చంద్ పాల్గొన్నారు **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఆటో డీలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం
### కేకేసి. చైర్మన్ కౌశల్ షమీర్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఆటో డీలర్ల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తెలంగాణ ఆటో డీలర్ అసోసియేషనను ఏర్పాటు చేసినట్లు అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) చైర్మన్. కౌశల్ సమీర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అసోసియేషన్ కెకెసికి అనుబంధంగా పనిచేస్తుందని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై, తెలంగాణ లోని పలు కార్మిక యూనియన్ల నుండి కెకెసి లో చేరుతున్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, షేక్ అజీమ్, ప్రధాన కార్యదర్శిగా నారీ సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ అజీజ్, జాయింట్ సెక్రటరీగా కమిసెట్టి యాదయ్య, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ మోయిన్,సహాయ కార్యదర్శిగా మహమ్మద్ ఆయుబ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మెహ్మద్ ఆసిఫ్,ముహమ్మద్ రషీద్ నుఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నియమాక ప్రతిపాధనను కెకెసి జాతీయ చైర్మన్ డాక్టర్ ఉదిత్రాజ్ ఆమోదించారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ, కెకెసి బలోపేతం కోసం అసోసియేషన్ నేతలు కృషి చేయాలని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుదక్ష మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ




**-ముఖ్య అతిథిగా హాజరైన మధురానగర్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీనివాస్**

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి -2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం కాలనీలోని సంక్షేమ సమితి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మధురానగర్ పీఎస్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి వారు ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం హర్షణీయమన్నారు. కాలనీ అభివృద్ధికోసం సంక్షేమ సమితి వారు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఏ కాలనీ సంక్షేమ సమితి అయినా ఆ కాలనీ ప్రజల సంక్షేమం కోసం పనిచేసినప్పుడే ఆ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు శాంతి భద్రతలు అందించడంలో తాము శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నామని ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం సంక్షేమ సమితి వారు కలిసి కట్టుగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ముందు కూడా ఇదే ఐకమత్యంతో కాలనీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. సంక్షేమ సమితి అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెంగళరావునగర్ కాలనీ అభివృద్ధికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. కాగా, కాలనీలో పెట్రోలింగ్ పెంచాలని, కాలనీలో హాస్టళ్లు అధికంగా ఉండడం వలన ఇబ్బందులు ఏర్పడకుండా తగిన గైడ్‌లైన్స్ ఇచ్చి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని పలువురు చేసిన సూచనలకు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు పీహెచ్‌ఎన్ ప్రసాద్, ఎన్.అర్జున్, కోశాధికారి జి.రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ డి.ధనుంజయరెడ్డి, సభ్యులు రాహుల్ దేవ్, ఎన్.సుబ్బారావు, ఎంబీఆర్ ప్రసాద్, వెంకటరామిరెడ్డి, రమణమూర్తి, సీహెచ్.శ్రీనివాస్, సునీత, సంజయరావు, తిరుమలేశ్, అజయ్, శివకుమార్, బాబూరావు, గౌతమ్, సోమ, ఏ.శ్రీనివాస్, సీహెచ్.శివ కుమార్, సంతోష్, శ్రీధర్, అద్వైజర్లు కె.రాజశేఖర్, ముత్తయ్య, బుచ్చిరెడ్డి, కె.శ్రీనివాస్, నటరాజ్, నరసింహ, రవికుమార్ పాల్గొన్నారు.

# పి.జే.ఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్

- పి.జె.ఆర్ 17 వ వర్ధంతిని పురస్కరించుకొని పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- జంట నగరాల నుండి పాల్గొన్న టీములు
- విన్నర్ గా సయ్యద్ సి.సి. (ఆగాపుర) టీం
- రన్నరప్ గా ఎన్.సి.సి (ఎమ్మెస్ మక్త ) టీం







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కీర్తిశేషులు మాజీ సీ ఎల్పీ నాయకులు పి.జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ పి విజయ రెడ్డి సారథ్యం లో ఈద్గా గ్రౌండ్ ఎమ్మెస్ మక్త ఖైరతాబాద్ లో తేదీ 26 డిసెంబర్ నుండి 28 డిసెంబర్ వరకు పి.జే.ఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఇందులో జంట నగరాల నుండి 65 టీములు పాల్గొనగా విన్నర్ గా సయ్యద్ సి.సి. (ఆగాపుర) టీం నిలువగా వారికి పి.జె.ఆర్ ఫౌండేషన్ తరపున 25 వేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీ, రన్నరప్ గా ఎన్.సి.సి (ఎమ్మెస్ మక్త ) టీం నిలవగా వారికి పదివేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీని అందజేసారు. ఈ సందర్భంగా వారితో పాటు వివిధ విభాగాలలో ఇతర క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. యువతను ప్రోత్సహిస్తున్న విజయారెడ్డి ని పలు సంఘాలు అభినందించాయి.

# శివానగర్ ఫేస్2 కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో మర్యాద పూర్వక కలియక**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శివా నగర్ ఫేస్ 2 కాలనీ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. తాము కాలనీ అభివృద్ధికి చేయబోయే కార్య క్రమాలకు, ఎమ్మెల్యే సహకారం అందించాల ని నూతన కార్యవర్గం సభ్యులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..మీ కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో రమేష్ చారి, ప్రెసిడెంట్ ఎన్.రంజిత్, వైస్ ప్రెసిడెంట్ఎస్. మల్లేశ్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఒ. ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ బి. బ్రహ్మ చారి, ట్రెజరర్,ఎస్. వినోద్ కుమార్, జాయింట్ ట్రెజరర్,ఎన్. నవీన్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కే.సాయి మల్లేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్,జి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఎన్.నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఎన్.వెంకటేశ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్,డి.వెంకటేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ కాలనీ ప్రధాన రహదారిలో

# నిత్యం ట్రాఫిక్ సమస్య

- చిరు వ్యాపారులతో కాలనీవాసులకు ప్రతిరోజు పరస్పర వాదనలు
- సమస్యను పరిష్కరించాలని ట్విట్టర్ వేదికగా అధికారులకు సమాచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :డాక్టర్స్ కాలనీ ప్రధాన రహదారిలో చిరు వ్యాపారుల కార్యకలాపాలతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని, అదే మార్గం నుండి దాదాపు 7 నుంచి 8 కాలనీలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని కాలనీ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఒక్క లంక శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్ లు ఉండటం వలన ఇష్టానుసారంగా వాహనాలను నిలపడం వలన కాలనీ వాసులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సమస్య తీవ్రతను జిహెచ్ఎంసి కమిషనర్ ,జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ,ట్రాఫిక్ కమిషనర్ హైదరాబాద్ మరియు రంగారెడ్డి వారికి ట్విట్టర్ వేదికగా సమాచారం అందించినట్లు తెలిపారు. వివిధ పనులతో కార్యాలయాలకు వెళ్లి వస్తున్న వారికి నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, ట్రాఫిక్ కి అంతరాయము కలిగిస్తున్న తోపుడు బండ్లు ,తినుబండారాల బండ్లు, ద్విచక్ర వాహనాలు, షాపింగ్ కాంప్లెక్స్ కి వచ్చిన టాక్సీ వాహనాల వారితో గొడవలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్స్ కాలనీ, జింకలాబావికాలనీ, వికాస్ నగర్, క్రాంతినగర్, సాయికృష్ణ నగర్, భగత్ సింగ్ నగర్, సరూర్నగర్, అందులోను మహిళా పోలీస్ స్టేషన్ వాహనాలు సైతం అదే దారిలో రాకపోకలు సాగిస్తారని తెలిపారు. కాలనీవాసుల సమస్య తీవ్రతను పరిగణలోకి తీసుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కాలనీ సొసైటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగిని రామమూర్తి వైస్ ప్రెసిడెంట్ వన్నాడిశ్రీనివాస్, సెక్రటరీ దండెం జనార్ధన్ రెడ్డి, వోటుకూరి దయాకర్ తదితరులు కోరారు.

## 'కళానిలయం'మహానటి సావిత్రి 88వ జయంతి వేడుకలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కళానిలయం అధ్యక్షులు ఏ.సురేందర్,పుష్పలత ఆధ్వర్యంలో మహానటి సావిత్రి 88వ జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహించారు. అభినేత్రి సావిత్రికి సంగీత నృత్యహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువులకు 'నృత్యాభినేత్రి',కళాకారులకు 'నాట్య'శ్రీ పురస్కారాలు ప్రదానం చేసారు.మహానటి చిత్రంలో నటించిన బిందు చంద్రమౌళికి 'సావిత్రి ఆత్మీయ పురస్కారాన్ని' ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.సముద్రాల వేణుగోపాలాచారి,బూర్గుల మధుసూదన్,శిరోమణి డా.వంశీరామరాజు,శ్రీనివాస్ గూడూరు,డా.చింది బద్రినాథ్, డా.వీరభోగవసంతరాయలు అతిథులుగా పాల్గొన్నారు.మూర్తి గురుస్వామి,డా.ఎం.జాన్‌బాబులకు 'స్వర్ణనంది' పురస్కారాలను ప్రదానం చేసారు.వసుమతి వరకాల, శివజ్యోతి,రమాదేవి నృత్యగురువులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత విభావరిలో అరుణ బృందం పాటలను ఆలపించారు.

# దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి : తెలంగాణ సిక్ యూత్ అసోసియేషన్ వినతి

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఆర్థిక కష్టాలతో సతమతమవుతున్న భారత వనిని గట్టెక్కించిన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు భారతరత్న ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ సిక్ యూత్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు జూరావర్ సింగ్, న్యాయవాది శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఆర్థిక శాస్త్రంలో అత్యున్నత విద్యను పూర్తిచేసి దేశ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలకు గాను భారతరత్న ఇవ్వడంతో పాటు దేశ రాజధానిలో సింగ్ పేరిట ఘాట్ ఏర్పాటు చేయడం, జాతీయస్థాయిలో పాఠ్యాంశంగా చేర్చడం, దేశమని విమానాశ్రయానికి ఆయన పేరును నామకరణం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు ఆయన స్మారకర్థం నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశంలో ఏక వచన తీర్మానంగా సింగ్ కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేసి ఢిల్లీ పెద్దలకు అందించాలని కోరారు. ఇదే విషయాన్ని నేరుగా ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అర్జిత్ సింగ్ రిఫాల్ సింగ్ పాల్గొన్నారు.



## రంగా శ్రీమాన్ ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

### ముఖ్య అతిధులుగా హాజరైన డిప్యూటి మేయర్ దంపతులు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాప్ర మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చంద్రపురి కాలనీలో రంగా శ్రీమన్నారయణ (శ్రీమాన్) గుప్త ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసంలో అయ్యప్ప పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప విగ్రహనికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అయ్యప్ప స్వాములు చేసిన భజనలు, పేటతుల్లి ఆటలు ఆలరించారు. పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా పట్టణ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ నాగరాణి దంపతులు హజరై స్వామివారికి పూజలు చేశారు. ఈపూల్లో కార్పొరేటర్ గౌడుగు వేణుముదిరాజ్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, కోనేరు భాస్కర్, సహదేవ్‌దొర పాల్గొన్నారు. పూజానంతరం అన్న ప్రసాద కార్యక్రమం చేశారు. అయ్యప్ప స్వాములు, భక్తులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

### శ్రీ అయ్యప్ప స్వామి 18 మెట్లు, భగవద్గీతలోని 18 అధ్యాయాలతో..

## గరికపాటి నరసింహ రావు ఆధ్యాత్మిక ప్రవచనం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సాయిబాబా దేవాలయంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి 18 మెట్లు, భగవద్గీతలోని 18 అధ్యాయాలతో అనుసంధానిస్తూ మహా సహస్ర అవధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగిం ది. శ్రీ మణికంఠ భక్త సమాజం, లిపి.గేమ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, సాయిబాబా దేవాలయం ఆర్గనైజింగ్ సెక్రటరి హన్మంతరావు, మల్లికారెడ్డి, చింతల మల్లేష్ , ప్రభుగుప్తా, వడ్లమాని, డాక్టర్ రవిచంద్ర భట్లమాని సూర్యప్రకాష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప మహపడిపూజలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 29): మహేశ్వరం మండలంలోని పెండ్యాల్ గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహపడి పూజ, ఇరుముడి పూజ ఘనంగా నిర్వహించారు.పూజలో మాజీ మంత్రి, ఎమ్మేల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి సంధ్యా రాజేష్ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అంబయ్య యాదవ్, రాజు నాయక్, వెంకటేశ్వర రెడ్డి, పాండు యాదవ్, నవీన్, థామస్‌రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ఉద్యోగం కోసమని ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి తిరిగి రాకుండా అదృశ్యం అయిన ఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన సుధాకర్ (45) భార్య ఇద్దరు పిల్లలతో కలిసి గత మూడు సంవత్సరాల నుండి బోరబండ పీఎస్ పరిధిలోని రాజ్‌నగర్‌లో నివాసం ఉంటు సెక్యూరిటీ ఉద్యోగం చేస్తున్నాడు. దంపతుల మధ్య గొడవ కారణంగా కొంత కాలం క్రితం భార్య తనని వదలి పోవడంతో ఉన్న ఉద్యోగాన్ని వదిలి అదే బస్తీలో ఉన్న అక్క ఇంటిలో ఉంటు ఇతర జాబ్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు. నవంబర్ 21 తేదిన ఉద్యోగం కోసమని అక్క ఇంటి నుండి బయటికి వెళ్ళిన సుధాకర్ తిరిగి రాకపోవడంతో బంధువులు, మిత్రల వద్ద వాకబు చేసినా ఎలాంటి ఆచూకి లభించకపోవడంతో సుధాకర్ అన్న శ్రీనివాస్ ఆదివారం బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై నాగుల్ మీర పై ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎక్కడైనా గుర్తించిన వారు 8712661594 ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ముగిసిన బుక్ ఫెయిర్



హైకోర్టు జస్టిస్ రాధారాణి బుక్ ఫెయిర్ ముగింపు రోజు ముఖ్య అతిధి గా హాజరయ్యారు.10 రోజుల పాటు పుస్తక ప్రియులను అల రించింది ఈ పుస్తకాల పండుగ.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## మన్‌కీ బాత్‌కు విశేషమైన స్పందన లభిస్తుంది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృఎద్ధి చెందుతుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు వ్యాఖ్యానించారు. ఆదివారం బీజేపీ నగర కార్యాలయంలో ఈ సంవత్సరం చివరి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని ఆయన పేర్కోన్నారు. ఈ మన్ కీ బాత్ ద్వారా ప్రముఖ వ్యక్తుల గురించి, దేశంలో ప్రాచీన ప్రదేశాల గురించి, ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అభివృఎద్ధి గురించి తెలుసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు కృఎష్ణ గౌడ్, వనం రమేష్, రమేష్ యాదవ్, బుచ్చిరెడ్డి, శ్యాం రాజ్, నంద కిషోర్, సూర్య ప్రకాష్ సింగ్, ఎక్కాల నందు తదితరులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ పేజ్-2 శ్రీనాగ పోచమ్మ దేవాలయం కమిటీ అధ్వర్యంలో రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను అదివారం కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కార్పోరేటర్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు సదానందం,కార్యదర్శి వంజరి ప్రవీణ్,రాజిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,కృఎష్ణారెడ్డి,రాజు,నిసార్ అహ్మద్ గోరి,దండెం నరేందర్,కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి ఆశీస్సులతో ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు శుభాలు జయాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే వివేకానంద ఆకాంక్షించారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంచాల హనుమంతు చారి, అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి మనోహర్ చారి, ఆలయ అర్చకులు మహేంద్ర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసోజు రాజు చారి, ఉపాధ్యక్షులు వలబోజు తిరుపతి చారి, తాటికొండ శ్రీశైలం చారి, కోశాధికారి కర్ణకంటి శివరాములు చారి, సంయుక్త కార్యదర్శి రమణాచారి, నంచర్ల సదానంద్ చారి, సభ్యులు భరత్ చారి, మధు చారి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ దేవికి లక్ష కుంకుమార్చన





నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదర్నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ, కామాక్షి బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మార్గశిర బహుళ చతుర్దశి తిథిని పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. నిజాంపేట, సమతానగర్, శ్రీనివాస్నగర్ సహా పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది సువాసినిలు ఈ కుంకుమార్చనలో పాల్గొన్నారు. దుర్గామాత అష్టోత్తర, సహస్రనామావళి నడుమ భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి మారేపల్లి, కల్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, అచ్యుతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, దుర్గాభవాని, పార్వతి, అనిత, గౌరి, మణి, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : యెహోవా నిస్సి చర్చి, మినిస్ట్రీస్ వారు ముద్రించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాల్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సిపిఆర్ కాలనీలో జరిగినటువంటి ఈ కార్యక్రమంలో యెహోవా నిస్సి చర్చి, మినిస్ట్రీస్ అధ్యక్షులు స్మిత్ బాబు, పాస్టర్స్ చార్లీస్, రాంబాబు, చిట్టి రాజు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# తనుజా కామేశ్వర్‌కు హ్యాట్రిక్ స్వర్ణాలు

## ముగిసిన తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్షిప్






హైదరాబాద్,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్షిప్ ఘనంగా ముగిసింది. హుస్సేన్ సాగర్లో నాలుగు రోజుల పాటు అలరించిన పోటీల్లో హైదరాబాద్ ఉద్భవ్ పాఠశాల లో చదువుతున్న ఇద్దరు అమ్మాయిలు తనుజా కామేశ్వర్, దీక్షిత కొమరవెల్లి పతకాల మోత మోగించారు. ఆదివారం ముగిసిన ఈ టోర్నీలో తనుజ మూడు స్వర్ణాలతో హ్యాట్రిక్ సాధించింది. దీక్షిత కొమరవెల్లి ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్యంతో అత్యధికంగా నాలుగు పతకాలు కైవసం చేసుకుంది. పోటీల మూడో రోజే విజేతలు తేలిపోవడంతో ఆఖరి రోజు ఆయా స్థానాల్లో ఎలాంటి మార్పు లేకుండా టోర్నీ పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ (ఐఏఎస్), సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ (ఐఏఎస్) ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, చిన్నారుల్లో స్ఫూర్తినింపే ప్రసంగం చేశారు.

# దశల వారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..కాలనీలో అభివృాఎద్ధి పనులను దశల వారీగా చేపడతానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అదివారం చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన కాప్రా సాయిబాబానగర్ లోని సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాలనీ అధ్యక్షులు నామాల కృాఎష్ణ,ప్రదాన కార్యదర్శి యావపురం రవి,కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,మచ్చ మహేందర్ గౌడ్,సంయుక్త కార్యదర్శి మేడిపల్లి శ్రీశైలం,సయ్యద్ సాదిక్,కార్యనిర్వాహక కార్యదర్శి ఎరువుల సాయివివేక్,సలహాదారులు రమేష్ యాదవ్ లు పాల్గోన్నారు.

# జనవరి,20లోగా కళాశాల విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌ల హార్డ్ కాపీలను సమర్పించాలి : జి. ఆశన్న




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోకి వచ్చేటటువంటి ప్రభుత్వ,ప్రైవేట్,యూనివర్సిటీ ఇంజనీరింగ్ నర్సింగ్,ఇతర కళాశాలలకు సంబంధించిన 2017-18నుంచి 2024-25 సంవత్సరంవరకు ఉన్న పెండింగ్ అప్లికేషన్స్‌కు సంబంధించిన హార్డ్ కాపీలను జనవరి,20లోగా ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాల హార్డ్ కాపీలను సమర్పించాలని హైదరాబాద్ జిల్లా బి.సి.సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఫీజుకు సంబంధించి చాలా ఆప్లికేషన్లు నో ఫీస్ అని ఈ-పాస్ వెబ్‌సైట్‌లో చూపించడం జరుగుతున్నదని,కళాశాల యాజమాన్యంవారు సదరు సంబంధిత శాఖ సోషల్ వెల్ఫేర్‌గాని,పిఎంయు సెంటర్‌ను సంప్రదించి ఫ్రీ స్ట్రక్చర్‌ను ఈ-పాస్‌లో అప్‌డేట్ చేయించు కోవల్సిందిగా ఆయన పేర్కొన్నారు. ఫీజు స్ట్రక్చర్‌లో అప్‌డేట్ చేసుకొననిచో అట్టి కళాశాలలకు స్కాలర్‌షిప్, ట్యూషన్ ఫీజు రాకపోయినచో సంబంధిత కళాశాల యాజమాన్యం తగిన బాధ్యత వహించవల్సి ఉంటుందని,అట్టి వారిపై శాఖపరమైన చర్యలకోసం సంబంధిత ఉన్నతాధికారులకు తగిన సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.

# కురుమ విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేసిన ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలోగల కురుమలు విద్యా రంగంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఏంతైనా ఉందని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు. ఆదివారం అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు మెరిట్ అవార్డులు,నగదు పురస్కాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యకు అత్యధిక ప్రాధాన్యతనుఇచ్చి,కన్న కలలను నిజం చేసుకోవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమం కురుమ సంఘం స్కిల్ ఏడ్యుకేషన్ కమిటీ, చైర్మన్,వేంకటేశ్వర్ గీతా గోటిల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.మురళీధర్,సి.చిగుమల్ల,రాఘవేందర్,కట్ట మల్లేశం,దేవర రాజేశ్వర్,కె. నరసింహ,నర్స విశాల్, దేవర కృపాకర్,ఎం.రాజేందర్,సి. కిశోర్,సి.విక్రమ్,ఎం.నవీన్,ఏ.సాయికాంత్, కాలే అమర్‌నాథ్,టి. అరుణ్‌కుమార్‌లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర సదస్స

**• హాజరైన ప్రముఖులు - పెద్ద ఎత్తున పాల్గొన్న విశ్వకర్మలు • విశ్వకర్మల అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి • సదస్సులో నాయకులు, వక్తల డిమాండ్**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃది అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షులు చెడ్డీలాల్ శర్మ, జనరల్ సెక్రటరీ దినేష్ భాయ్ సాబ్ శర్మ, వ ర్కింగ్ ప్రసిడెంట్ పైలాష్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ యం.యం శర్మ, నేషనల్ ఆర్గర నైజింగ్ సెక్రటరీ మనోరంజన్ మొహరన, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ వై. రాజశేఖర్, వుమెన్ వింగ్ నేషనల్ ప్రసిడెంట్ ఆర్. కృష్ణాగంజ్, ఒడిస్సా ప్రసిడెంట్ సూర్యనారాయణ మొహరణ, గులాబ్ శర్మ, అడ్వైజర్ కృష్ణమాచారి, లీగల్ అడ్వైజర్ భాస్కరాచారి రమేష్ ఎంపి ఈటెల రాజేందర్, బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్, కాసోజు శంకరమ్మ, ఆర్‌కెపురం డివిజన్ కార్పోరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సి.హెచ్. భాస్కర్‌చారి, కొత్తపేట కార్పోరేటర్ పవన్‌కుమార్ లు హాజరై సమాజంలో విశ్వకర్మ పాత్ర మరువలేనిదని, సృష్టిలో ప్రతి పనికి ముందంజలో ఉండేది విశ్వకర్మలన్నారు. విశ్వకర్మల అభివృద్ధికి పాలక వర్గాలు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఫలాలు అందని విశ్వకర్మలను గుర్తించి వారి ఉన్నతికి ప్రత్యేక పథకాలు అందించాలని కోరారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో విశ్వకర్మ బిడ్డలైన ప్రొపెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి పాత్ర ను తెలంగాణ సమాజం మరిచిపోదన్నారు. ప్రదాన మంత్రి నరేంద్రమోడీకి విశ్వకర్మలం అత్యంత ప్రీతీ పాత్రులని తెలిపారు. దేశ వ్యాప్తంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధికి పాలక వర్గాలు కృషి చేయాలని తమకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, అవంచ మురళీధర్‌చారి, పడాల సతీష్‌చారి, అద్దంకి కృష్ణమాచారి, కాసోజు శ్రీనివాస్, విశ్వనాధుల రమేష్, కాసుల కుమార్‌చారి, కౌలె అభిషేక్, మహిళా అధ్యక్షురాలు నారాయణాదాసు, జ్యోతి, పట్నాల సావిత్రి, నారోజు భాగ్యలక్ష్మి, ఇందిరాల అశ్విని, జాన్సీరాణి, బొడ్డుపల్లి మాధవచారి, కల్లోజు సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.




# డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ మూడు సాహిత్య, చారిత్రక పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాద్ /మేజర్ న్యూస్ :డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (ర్‌) 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్లో మూడు పుస్తకాలను విడుదల చేసింది. కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఎన్టిఆర్ స్టేడియంలో, ఇందిరా పార్క్ సాదిక్ అలీ స్టేజ్ వద్ద జరిగింది. విడుదల చేసిన మూడు పుస్తకాలు కోర్టు తీర్పులో సాహిత్య మెరువులు డాక్టర్ మంగరి రాజేంద్ర (జిమ్బో) రచనతెలంగాణ శిథిలాలు... వ్యథాభరిత కథనాలు డాక్టర్ ఎమని శివనాగిరెడ్డి రచనతెలంగాణ చరిత్ర తొవ్వల్లో శ్రీ రామోజు హరగోపాల్ రచనఈ పుస్తకాలు తెలంగాణ సాహిత్యం, చరిత్ర, మరియు సంస్కృాఎతిని విశదీకరిస్తూ, పాఠకుల మనసులను ఆకట్టుకునేలా రూపొందించబడ్డాయి.డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (డీఏటీ) చైర్మన్ వేదకుమార్ మణికొండ స్వాగతం పలికి పుస్తకాల్లోని చారిత్రక అంశాలను వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ ఏయూ) వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రముఖ ఎడిటర్ కె.రామచంద్రమూర్తి హాజరయ్యారు. డాక్టర్ మంగరి రాజేంద్ర (జింబో), విశ్రాంత న్యాయమూర్తి, కోర్టు తీర్పులో సాహిత్య మెరువులు రచయిత పుస్తకాలను లాంఛనంగా ఆవిష్కరించి సమీక్షించారు. తెలంగాణ వారసత్వాన్ని పరిరక్షించడంలో వాటి పాత్రను నొక్కి చెబుతూ పుస్తకాల చారిత్రక, సాంస్కృాఎతిక ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ చరిత్ర, సాహిత్యం, సాంస్కృాఎతిక వారసత్వానికి వారు చేసిన కృాఎషిని నొక్కిచెబుతూ పుస్తకాల ప్రాముఖ్యతపై తమ ప్రసంగాలతో కార్యక్రమాన్ని సుసంపన్నం చేశారు. కార్యక్రమంలో రచయితలు శ్రీ బీవీ భద్రగిరీష్ (తెలంగాణ చరిత్రకారుడు) మరియు డాక్టర్ డి.ఆర్. శ్యాంసుందర్ రావు (చరిత్రకారుడు) కూడా పాల్గొన్నారు. ప్రధాన అతిథులు ఆవిష్కరించిన మూడు పుస్తకాల విశేషాలను తెలియజేశారు.ఇలాంటి ప్రచురణలు తెలంగాణ గాఢ వారసత్వానికి జీవం పోస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమం రచయితలు, చరిత్రకారులు, విద్యావేత్తలు మరియు పుస్తక ఔత్సాహికులతో సహా ఉత్సాహభరితమైన ప్రేక్షకులను ఆకర్షించింది.

# బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారిని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ వస్తున్నామని, క్యాలెండర్ లో తిథి, వార, నక్షత్రాలతో పాటు సామాన్యులకు నిత్యకృత్యాలైన అనేక విషయాలను క్యాలెండర్ లో పొందుపరచడం అందరికి ఎంతగానో ఉపయోగమౌతుందని అన్నారు. బ్రాహ్మణులకు అన్ని విధాల తన సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ ని వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ కమలాకర్, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు, సీనియర్ రిపోర్టర్ సర్వేపల్లి రమేష్ కుమార్, రామదాసు పరశురామ శర్మ, గురజాడ రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, కార్యదర్శులు శ్రీధరాచార్యులు, జనమంచి శశికుమార్, సాయిరాం, దుర్గానాగమోహన్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, శశాంకాచార్యులు, గోవర్ధన్ రావు, దివాకర్, సూర్యనారాయణ, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జనా వాసాల మధ్య బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణం వద్దు

● జన ప్రియ హోమ్స్ కాలనీలో వ్యాపార సముదాయాలకు పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి ● క్రీడా ప్రాంగణం వద్ద కాలనీ వాసుల నిరసన ● కార్పోరేటర్ , అధికారులకు విన్నవించిన కాలనీ వాసులు






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధి చింతల్‌కుంట జనప్రియ హోమ్స్ కాలనీలోని రోడ్ నెంబర్ 1,2లలోని రెసిడెన్షియల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాల మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణంతో మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని అందుకోసం కాలనీలో బాక్స్ క్రికెట్ ప్రాంగణం వద్దని, వ్యాపార సముదాయాల వారు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కాలనీ వాసులు అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ మేరకు కాలనీ వాసులు జనప్రియ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి సోమ పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనప్రియ హోమ్స్ కాలనీ ప్రశాంతతకు చిహ్నంగా ఉండేదని, ఇటీవల కాలంలో కాలనీలో వరుసగా వెలుస్తున్న వ్యాపార సముదాయాలు, బ్యాంకెట్ హాల్స్, టీ, టిఫిన్ సెంటర్‌లు, క్రీడా ప్రాంగణాలతో అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపార సముదాయాల నిర్వాహకులు పార్కింగ్‌ను చేసుకోకపోవడం మలూంగా సాయంత్రం వేళల్లో యువత రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేయడంతో పాటు నానా హంగామా సృష్టిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. మహిళలు, అమ్మాయిలు, పిల్లలు ఆ వీధి గుండా రావాలంటే ఆంధోళన చెందుతున్నారని, రాత్రి వేళలో మధ్యం మత్తులో ధూమపానం సేవిస్తు రోడ్లపైనే మల మూత్ర విసర్జన చేయడం లాంటి ఘటనలు జరుగుతున్నాయని, వీటిపై ప్రశ్నిస్తే అసభ్యంగాప్రవర్తిస్తు ఎదురు దాడికి దిగుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. ఈ బాధలు భరించలేక అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్రమ షెడ్ల నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు, జిహెచ్ఎమ్‌సి కమీషనర్‌కు, జోనల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు కల్పిచుకొని అక్రమ వ్యాపార షెడ్లను తొలగించాలని కాలనీ వాసులు కోరారు.

# నల్లగండ్లలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ పీఏసీ చైర్మన్ గాంధీకి వినతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల వాసులు ఆదివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ కాలనీలో మిగిలిన అభివృద్ధి పనులను కూడా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానని,ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ, నవీన్, వర్మ ,ప్రభాకర్ రెడ్డి,చంద్ర, కృష్ణ, విజయ్, రమేష్, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కార్మిక హక్కులను సాధించు కుందాం

## తిప్పారపు లక్ష్మణ్ మాదిగ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎంఆర్ పిఎస్ ఎల్లవేళలా ముందుంటుందని ఎంఎస్ పి జాతీయ నాయకులు, మాదిగ జర్నలిస్టు ఫోరమ్, మాదిగ ఆర్టీసీ కార్మికుల జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి బాలసరస్వతి నగర్ లో బేబీ ఆరాధ్య మనోహర్ పుట్టినరోజు సందర్భంగా మట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్,సెవెన్ రా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశు ధ్ద్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లక్ష్మణ్ మాదిగ, వట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్ చైర్మన్ బట్టిపల్లి రఘురాములు,వైస్ చైర్మన్ మనో హర్, హైకోర్టు న్యాయవాది నజీర్ హైమద్, సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్ లు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు సందర్భంగా వృధా ఖర్చు చేయకుండా పేదలకు ఉపయోగ పడే విధంగా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికు లు చేసే సేవలు వెలకట్టలేనివన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీ ఎస్ కృషి చేస్తుందన్నారు. వారి హక్కుల సాధన కోసం త్వరలోనే కార్యచరణ తీసుకొ ని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై ఉద్య మం చేస్తా మని తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తితో కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని, వారి హక్కులను ఖచ్చి తంగా సాధిం చుకుంటామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్లేది ఎమ్మార్పీ ఎస్ అని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమకారు రామచెర్ల నర్సింగ్, శ్రీరామ్ ఉపే ందర్, జర్నలిస్టులు సంగమేశ్వర్, సుధాకర్,రమేష్,జ్యోతికుమార్, నరేష్, శివ, ప్రశాంత్, వెంకటరమణ, నందకుమార్ తో పాటు జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అంటేనే ముగ్గులు గుర్తొస్తాయి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ అంటేనే ముత్యాల ముగ్గులు గుర్తొస్తాయని ఈ రంగవల్లులను తీర్చిదిద్దడంలో మహిళలు ఎంతో సంతోషిస్తారని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రగతి నగర్ 4వ డివిజన్ పరిధిలోఎన్ఎంసి 4వ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి నగర్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా రంగోలి (ముగ్గుల) పోటీలు, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు మేయర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ, అందరికీ ముందస్తు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు సభ్యులు సురేంద్ర కుమార్ యాదవ్, సుబ్బు, చంద్ర శేఖర్, శివ కుమార్, మహమ్మద్, మహేశ్వర్ రెడ్డి, వెంకట్ రావు, చంద్ర శేఖర్, ప్రతాప్ రెడ్డి, అంజద్, ఆంజనేయ వర్మ, భాస్కర్, శ్రీధర్, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# నిరుపేదలకు దాతృత్వం

- అనునిత్యం సామాజిక సేవా ప్రదాత
- పివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం
- వాకింగ్ గ్రూప్ నేతృత్వంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లు రగ్గులు పంపిణీ





హైదరాబాద్, మేజర్ న్యూస్: చలికాలంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద వృాఎద్ధులకు సహకారం అందిస్తున్నారు వాకింగ్ గ్రూప్ పెద్దలు. శాతవాహన నగర్ వాకింగ్ గ్రూప్ పెద్దలు అనునిత్య సామాజిక సేవా ప్రదాత, బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ (ఫౌండర్ అండ్ చైర్మన్) బొమ్మారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈ చలికాలంలో హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ మీద విశ్రాంతి భవనాలలో, ఇతర షెల్టర్లలో ఇంతటి చలిలో కనీసం కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేకుండా నిద్రిస్తున్నటువంటి నిరుపే దలకు ఎంతో దాతృా ఎత్వ గుణంతో వెంకటరెడ్డి వారి మిత్ర బృాఎందం అర్ధరాత్రి వేళలో నగరమంతా తిరిగి ఆ నిరుపేదలకు దుప్పట్లు కప్పి చలికి అలమటిస్తున్న వారి పట్ల చూపిన ప్రేమాభిమానాలకు నగరంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి అతిథులుగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, రిటైర్డ్ ఎస్పీ సురేందర్ రెడ్డి, వాకింగ్ గ్రూప్ సభ్యులు రాధాకృాఎష్ణ, వాకింగ్ గ్రూప్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, జగన్మోహన్ రావు, హనుమంతరావు, బి.వి.ఆర్ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్, ఇతర వాకింగ్ గ్రూప్ సభ్యులు బీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## హేర్ సైన్సెస్ ఈవెంట్‌లో తన ప్రేరణాత్మక హెయిర్ రెస్టోరేషన్ ప్రయాణంను పంచుకున్న బాలీవుడ్ ఐకాన్ బోనీ కపూర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇండియాలోని ప్రముఖ హెయిర్ రెస్టోరేషన్ క్లినిక్ అయిన హేర్ సైన్సెస్, ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, అందులో బాలీవుడ్ నటుడు బోనీ కపూర్ తన అద్భుతమైన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రయాణం గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లినిక్‌ను స్థాపించిన డాక్టర్ ప్రసాద్ సేతి, డాక్టర్ ఆరికా బాన్సల్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అధిక హిట్ అయిన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికతలు, వాటి ప్రభావం గురించి చర్చించింది. బోనీ కపూర్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, సెల్ఫ్-కేర్, ఆత్మవిశ్వాసం అనేవి చాలా విలువైనవి. ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ నా రూపాన్ని పునరుజ్జీవితం చేసింది, నా ఆత్మాభిమానం సరికొత్తగా మెరుగుపడింది. నేను ఇంకా యంగర్, కంటిఫిడెంట్ గా ఫీలవుతున్నాను, ఇది ప్రతి ఒక్కరికీ అవసరమైన బహుమతి అన్నారు. అతని ఈ ప్రేరణాత్మక మాటలు ప్రేక్షకులకు గాఢమైన ప్రభావాన్ని చూపాయి. డాక్టర్ ఆరికా బాన్సల్, హేర్ సైన్సెస్ యొక్క సహ వ్యవస్థాపకులు, ఈ క్లినిక్ యొక్క ఆధునిక డైరెక్ట్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికత గురించి వివరించారు. మేము ఆధునిక ఇన్నోవేషన్, వ్యక్తిగత పద్ధతిని కలిపి సహజమైన మరియు దీర్ఘకాలిక ఫలితాలు అందిస్తాము. మా లక్ష్యం మా రోగుల జీవితాలను పునరుద్ధరించడం, అని ఆమె పేర్కొన్నారు. ఇతర సహ వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రసాద్ సేతి, క్లినిక్ యొక్క అప్రతిహతమైన కట్టుబాటును హైలైట్ చేశారు. మా లక్ష్యం ప్రపంచ స్థాయిలో హెయిర్ రెస్టోరేషన్‌కు కొత్త ప్రమాణాలను సృష్టించడం. మా సాంకేతికతలను నిరంతరం అభివృద్ధి చేయడం ద్వారా, వేలాదిమంది వారి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడంలో సహాయపడాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ నిర్మాత అనీస్ బజ్మీ కూడా ఆశ్చర్యకరంగా పాల్గొన్నారు. ఆయన కూడా ఇటీవల హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్నారు. బోనీ యొక్క మార్పు నాకు ప్రేరణ ఇచ్చింది. నాకు అద్భుతమైన ఫలితాలు దొరికాయి. నైపుణ్యానికి, జాగ్రత్తకు నేను అద్భుతంగా ఇంప్రెస్ అయ్యాను, అని ఆయన చెప్పారు. 2010లో స్థాపించిన హేర్ సైన్సెస్ ఇప్పటివరకు 16,000 పైగా ప్రక్రియలు నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా తన పేరును స్థాపించుకుంది. ఈ క్లినిక్ క్రికెటర్లు మొహమ్మద్ షమీ, మొహమ్మద్ అజరు, మైఖేల్ బేవన్ లాంటి ప్రముఖ క్రీడాకారులనూ ట్రీట్ చేసింది. హేర్ సైన్సెస్ వారి ఆధునిక పరిష్కారాల గురించి మరిన్ని వివరాల కోసం చూడండి. **హేర్ సైన్సెస్ గురించి:** హేర్ సైన్సెస్, ప్రపంచంలో హేర్ రెస్టోరేషన్‌లో నాయకత్వం వహిస్తున్న సంస్థ, డైరెక్ట్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికతను ప్రవేశపెట్టింది. 16,000 కంటే ఎక్కువ రోగులను ప్రపంచవ్యాప్తంగా చికిత్స చేసి, ప్రముఖుల, క్రీడాకారులతో సహా , కస్టమర్-నిర్దిష్ట సంరక్షణ, నూతనమైన పరిష్కారాలను అందించి జీవితాంత ఫలితాలను అందిస్తోంది. కేవలం జుట్టు తిరిగి ఇవ్వ డం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడం అనే మిషన్‌తో, హెయిర్ కేర్ యొక్క ఉత్తమ ప్రమాణాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతుంది.

## రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది - సంక్రాంతి నాటికి రైతుల ఖాతాలో రైతు భరోసా దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 29):కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా క్యారగారి శ్రీధర్ ఎన్నిక అయ్యారు. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీధర్ ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాపూర్వకంగా కాలిసి శాలువాతో సన్మానించి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైమ్ లో ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. గ్యారెంటీలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూతకు . ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ కు అమలులోకి వస్తాయి అని అన్నారు. సంక్రాంతి నాటికి రైతుల ఖాతాలో రైతు భరోసా పడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, పందులవెంకటేష్ గౌడ్,జంగయ్య, పవన్, భిక్షపతి,దయాకర్, నర్సింగ్,వినాయ్, భాను,జనార్దన్, విప్లవ రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి గుడికి విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 29) ః చేవెళ్ల మండలం పామెన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ రూ.25వేలు, రాష్ట్ర నాయకులు శేరి నర్సింగ్‌రావు బ్రదర్స్ రూ.50వేల విరాళాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, గ్రామాల్లో ఆలయాలు నిర్మించడం వల్ల భక్తిభావం పెంపొందుతుందన్నారు. పామెన గ్రామంలో నిర్మిస్తున్న వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణంకు దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన మాణిక్యమ్మగూడ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 29): మండలంలోని మాణిక్యమ్మగూడలో గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ఇరుముడి పూజను ఆదివారం ఘనంగా నిర్వహిచారు. తాజా మాజీ సర్పంచ్ మాసారం చెంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో రామ్‌మోహన్ గురుస్వామి అమృత హస్తాలతో శ్రీశ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అలంకరణతో భక్తులను కనువిందు చేశాయి. అయ్యప్ప స్వామి పల్లకి, భజన మండలి భక్తి గీతాలలో భక్తులు ఆకట్టుకున్నాయి. ఇరుముడుతలో అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత శరత్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 29): మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు అన్నెపాక కిరణ్ తెలిపారు. హైద్రాబాద్ సమీపంలోని కోహెడ ప్రైవేట్ రిసార్ట్‌లో నిర్వహించిన జన్మదిన కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, శరత్‌రెడ్డి మిత్రులు హాజరైనట్లు కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శరత్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు కిరణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్, మెట్టు మహేష్ గౌడ్, అన్నెపాక శేఖర్, కాట్ల మహేందర్ గౌడ్, బొమ్మ పర్వతాలు, వరికుప్పల వెంకటరమణ ,సింగం మధుకర్, ప్రశాంత్ రెడ్డి, అంబల్ల యాదయ్యతో పాటు శరత్‌రెడ్డి మిత్రబృందం తదితరులు పాల్గొన్నట్లు అన్నెపాక కిరణ్ తెలిపారు.

